# ఇశ్రాయేలీయులు ఏం చేయాలో యెహోషువా ముందే గ్రహించాడు

## దేవుడు మనకు ఒక దర్శనాన్ని ఇచ్చినప్పుడు మనం దానిని గూర్చిన వివరాలు సేకరించి ప్రణాళికను రూపొందించుకోవడం ద్వారా లోబడాలి.

ప్రస్తుత అవసరాలు మరియు మీ తోటి పనివారికి అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి తగిన కార్యక్రమాలను రూపొందించుకొండి. పిల్లలకు బోధించే వారు V1b చదవాలి.

**1. దేవునికి లోబడడానికి ప్రార్థన మరియు దేవుని వాక్యం సహాయంతో సిద్ధపడండి.**

**ప్రార్థన :** "యేసు ప్రభువా నీవే మా నాయకునివి. నీవేం చేయాలనుకొంటున్నావో మాకు చూపించు. మేమేం చేయాలో మాకు చెప్పు. మేము దేనినైనా జ్ఞానయుక్తంగా ఎన్నుకోవడానికి తగిన సమాచారం మాకు అందించు."

**సంఖ్యాకాండము 13:1-16 లో క్రింది విషయాలు కనుగొనండి.**

- దేవుడేంచేయబోతున్నాడు. *(జవాబు : 2వ వచనంలో కనాను దేశాన్ని ఇశ్రాయేలీయులకు ఇవ్వబోతున్నాడు)*
- ప్రజలేం చేయవల్సిఉంది? *(జవాబు: ఆ దేశాన్ని వేగుచూడడానికి వెళ్ళాలి. అంటే ఆ దేశాన్నిగూర్చిన సమాచారం సేకరించాలి)*
- అలా చేయమని వారికెవరు ఆజ్ఞాపించారు? (3వ వచనం చూడండి) సంఖ్యాకాండం 13:17-24లో వేగులవారు ఏం నేర్చుకోవల్సి వచ్చిందో చూడండి.
- ముందుగా ఎక్కడికెళ్ళాలో తెలుసుకొన్నారు. *(17వ వ॥ కనానులో ప్రధానంగా రెండు ప్రదేశాలున్నాయి. కొండ ప్రాంతం మరియు లోతట్టు ప్రాంతం)*
- ప్రజాబలం గూర్చి. *(18 వ)*
- ప్రజల సంఖ్య - అంటే ఎంతమంది ఉంటారో దాన్ని గూర్చి.
- భూమిని గురించి. *(19 వ)*
- పట్టణాలను గూర్చి.
- వ్యవసాయం గూర్చి. *(20 వ)*
- అడవులను గూర్చి.
- స్థానిక ముడి సరుకులు మరియు ఉత్పత్తులను గూర్చి.



### మంచి వివరాలు సేకరించండి

ప్రతి జనాంగంలోను, ప్రతి దేశంలోను ప్రతి తెగ వారిలోనూ, ప్రతి భాష మాట్లాడే వారిలోనూ తన కొరకు శిష్యులను తయారు చేయమని దేవుడు మనకు చెప్పాడు. వివిధ జాతుల ప్రజలను గూర్చి మనం తెలుసుకో గలిగినంత తెలుసుకోవాలి. దానివల్ల మనం సరియైన ఎంపికలు చేయగలుగుతాం ఫలితంగా వారి మధ్య మనలను స్వీకరించగల కుటుంబాలేవో వారినెలా శిష్యులనుగా చేయవచ్చో నిర్ణయించగలగుతాం. ప్రజలను సంపాదించడమంటే పంట కోయడమేనని యేసు చెప్పాడు గనుక ప్రధానంగా 3 రకాలైన వివరాల కొరకు మనం ప్రయత్నించాలి.

**కోతకొచ్చిన పంటను గూర్చి :**

ఎ) ప్రతి ప్రాంతంలో ఏయే భిన్నజాతులవారు జీవిస్తున్నారు?

బి) ప్రతి జాతివారి జనాభా ఎంత?

సి) వారి భాష, సాంఘిక స్థితి గతులు, కులం, ఆర్థికస్థాయి మరియు సంస్కృతి ఏమిటి?

డి) వారిలో వారు ఏవిధంగా సమాచారాన్ని అందించుకొంటారు?

ఇ) వారి మతాచారాలేమిటి? ఆత్మీయ నమ్మకాలేమిటి?

ఎఫ్) వారికి యేసును గూర్చి ఏమి తెలుసు? క్రైస్తవుల పట్లవారి దృక్పథమేమిటి?

**కోత పనివారిని గూర్చి :**

జి) ఆ ప్రాంతంలో సేవ చేయాలనుకొంటున్న ఇతర సంఘాలు, మిషనెరీ సంస్థలు ఏవి?

హెచ్) వారు ఏ జాతికి లేదా ఏ గుంపుకు చెందిన ప్రజల మధ్య సేవ చేస్తున్నారు?

ఐ) వారి ఆఫీసు లెక్కడున్నాయి. వారి సిబ్బంది ఎక్కడ ఉంటారు?

జె) వారిలో ప్రతి సంస్థ లేదా సంఘం చక్కగా నిర్వర్తిస్తున్న అంశాలేమిటి?

కె) వారి సిబ్బంది యొక్క సాంఘిక, సాంస్కృతిక మరియు భాషాపరమైన లక్షణాలేమిటి?

ఎల్) వారిలో ఏ సంఘం లేదా సంస్థ మీతో సహకరిస్తుందని అక్కడ పనిచేసే ఇతరుల తోనూ సహకరిస్తుందని మీరు భావిస్తున్నారు?

**పంట దిగుబడిని గూర్చి** :

ఎం) మీరు వెళ్ళాలనుకొంటున్న ప్రాంతంలో అప్పటికే యేసునందు విశ్వాసముంచిన వారు ఎంతమంది ఉన్నారు?

ఎన్) విశ్వాసుల సంఖ్య దినదినం పెరుగుతున్నదా లేక తగ్గుతున్నదా?

ఒ) ప్రతి సంవత్సరం ఎంతమంది విశ్వాసులు బాప్తీస్మం తీసుకొంటున్నారు?

పి) ప్రతి సంవత్సరం క్రొత్త సహవాసాలు మరియు క్రొత్త కూడికలు ఎంత వేగంగా స్థాపించబడుతున్నాయి?

క్యూ) ఆ సహవాసాలకు చెందిన క్రొత్త నాయకులకు ఏ విధంగా శిక్షణ ఇవ్వబడుతుంది?

ఆర్) ఏ ఇతర క్రొత్త మార్గాల ద్వారా క్రొత్త శిష్యులు తయారు చేయబడుతున్నారు?

దేవుడు యెహోషువాకిచ్చిన దర్శనమేదో **యెహోషువా 1:1-11**లో చూడండి :

- దేవుని వాగ్దానాలు *(2 మరియు 5 వచనాలు)*
- యెహోషువా విధేయత *(8 మరియు 9 వచనాలు)*
- యెహోషువా ప్రణాళికలు *(10 మరియు 11 వచనాలు)*

**2. రాబోయే వారం కొరకు మీ జత పనివారితో కలిసి కార్యక్రమాలు రూపొందించుకొండి.**

శిక్షణ సమావేశాలలో క్రొత్త నాయకులు తమ దర్శనమేమిటో వివరించేలా ప్రోత్సహించండి. వారాదర్శనాన్ని నెరవేర్చడానికి ఏం చేయవల్సి ఉంటుందో వారితో కలిసి ప్రణాళిక రూపొందించండి. మరియు దాని కవసరమైన సమాచారాన్ని పొందడానికి వారికి సహాయం చేయండి.


మీ స్వంత ప్రజల మధ్య కోతపనిని గూర్చిన భాగంలోని ప్రశ్నలకు జవాబివ్వడానికి ప్రయత్నించండి.

మీకు సమీపంలో ఉండే ఇతర జనాంగాల విషయంలోని ప్రశ్నలకు జవాబివ్వడానికి ప్రయత్నించండి.

వారిని గూర్చిన పూర్తి వివరాలు సేకరించడానికి ఇతర సంఘాలను లేదా సంస్థలను సంప్రదించండి లేదా వారు సేకరిస్తున్నట్టయితే వారికి సహకరించండి.

అందరూ ఆమోదించినట్టయితే ఒక పరిశోధనా సంస్థను నియమించి, మీ ప్రాంతంలోని వివిధ ప్రజలందరి వివరాలను సేకరించి అందరికీ అందించేలా ఏర్పాట్లు చేయండి.

## పంట దిగుబడి




మీ దేశంలోని పరిశోధనా సంస్థల వివరాలను ఇతర క్రైస్తవ నాయకులను సంప్రదించి తెలుసుకోండి. మీ ప్రాంతంలో ఇంకా క్రీస్తు నెరుగని ప్రజల వివరాలను వారి నడిగి తెలుసుకొండి.

**3. మీ తోటి పనివారితో కలిసి ఆరాధనా సమయానికి కార్యక్రమాన్ని తయారు చేసుకొండి.**

కనాను దేశం గూర్చి తెలుసుకోవడానికి వెళ్ళిన వేగుల వారిని గూర్చిన కథను సంఖ్యాకాండం 13 మరియు 14 అధ్యాయాల నుండి చదవండి లేదా రూపకం లాగా ప్రదర్శించండి. క్రింది విషయాలపై దృష్టి కేంద్రీకరించండి.

- ఇశ్రాయేలీయులు విధేయులు కావడానికి ఎలా తిరస్కరించారో ఆ తరం వారందరు గతించిపోయేదాకా 40 సంవత్సరాలు అరణ్యంలో ఏ విధంగా తిరుగులాడారో ఆలోచించండి.
- క్రొత్తతరం వారిని వాగ్దాన దేశంలోకి నడిపించడానికి యెహోషువా మరియు కాలేబులను దేవుడనుమతించాడంటే వారెంత విశ్వాసం గలవారో గమనించండి.

వారు తయారుచేసుకొన్న వివిధ అంశాలను ప్రదర్శించేలా పిల్లలను ప్రోత్సహించండి.

ఇంకా మీ ప్రాంతంలో నిర్లక్ష్యానికి గురి అవుతున్నవారు, యేసునెరుగని వారు ఎవరున్నారో తెలుసుకోవడానికి, మరియు వారి మధ్యకు సువార్తీకులను పంపడానికి ఏం చేయాలో చర్చించి ప్రణాళిక సిద్ధం చేసుకొండి. ఒకవేళ ఎవరైనా ఆపని ముందేచేసి ఉంటే వారిని ఫలితాలు చెప్పమనండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి యోహాను 21:9–14 చదవండి. మనం కూడా త్వరలోనే పునరుత్థానంలో యేసుతో పాటు కలిసి భుజిస్తామనీ అయితే ఆ గొప్పవిందులో ప్రజలందరూ పాల్గొనేలా చేయడమే మన లక్ష్యమని వివరించండి.

ఇద్దరు లేదా ముగ్గురు కలిసి మీచుట్టూ నిర్లక్ష్యానికి గురియైన వారిని గూర్చి మరియు వారికి సువార్తనందించడానికి ఇష్టపడుతున్న వారిని గూర్చి ప్రార్థించండి.

సంఖ్యాకాండం 13:18 **కంఠస్థం చేయండి.**

మీ సహవాంలోని వారికి వివరించవల్సిన పదాలు

**పరిశోధన:** వివిధ ప్రజలు మరియు వారు నివసించే ప్రదేశాలను గూర్చిన కచ్చితమైన వివరాలను కనుగొనుట. దీనివల్ల వారికి మనమేం సహాయం చేయగలమో చర్చించుకోవడానికి, ప్రణాళిక తయారుచేసుకోవడానికి వీలవుతుంది.

**కోతకొచ్చిన పొలం:** ఇంకా సువార్త అందించబడని ప్రదేశాలు మరియు ప్రజల పేర్లు.

**కోతపని వారు :** వివిధ జనాంగాలలో క్రొత్తగా శిష్యులను తయారు చేయడానికి మరియు క్రొత్త సంఘాలను స్థాపించడానికి సిద్ధంగా ఉన్న క్రైస్తవుల పేర్లు వివరాలు.

**పంట దిగుబడి:** సువార్త అందించబడినప్పుడు ఒక ప్రజా సమూహం నుండి యేసునందు విశ్వాసముంచి బాప్తీస్మం పొందిన వారి పేర్లు మరియు వివరాలు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net